# టిటిడి ప్రాణదానట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

తిరుమల, జూన్ 4(ప్రభాతవార్తప్రతినిధి:



టిటిడి ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రాణరక్షక వైద్యసేవలు అందిస్తున్న వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి పల్లమాల సుధాకర్, కుల శేఖర్ ఇద్దరూ 10 లక్షల విరాళాన్ని అందజేశారు. గురువారం సాయంత్రం దాతలు టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడుకు అందించారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## దాదాపు రూ.15 లక్షలు ఆస్థి నష్టం

పెనగలూరు, జూన్ 4 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం శింగారెడ్డిపల్లి పంచాయతీ కంబాలకుంట దళితవాడలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయినట్లు బాధితుడు గానుగపెంట నరసయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం ఉన్నట్టుండి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు, ఇంట్లోని వస్తువులు, డబ్బులు, బంగారు మొత్తం కాలిపోయినట్లు చెప్పారు. ఫైర్ స్టేషన్ అధికారులు వచ్చి మంటలు అదుపు చేసే సమయానికి మొత్తం కాలిపోయినట్లు పేర్కొన్నారు. దాదాపు రూ. 15 లక్షల ఆస్థి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పెనగలూరు పోలీసు వారు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## గోవిందనామ స్మరణతో మార్మోగిన

# కల్యాణ వేంకటేశ్వరుని రథోత్సవం

## రథాన్ని పోటీ పడిన లాగిన భక్తులు



నగర వీధుల్లో ఊరేగుతున్న కల్యాణ వేంకటేశ్వరుని రథం



అశ్వవాహనం అనంతరం ఊరేగుతున్న స్వామి అమ్మవార్లు

నారాయణవనం, జూన్ 4 ప్రభాతవార్త

ప్రసిద్ధి పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న నారాయణవనంలోని పద్మావతీదేవి సమేత కల్యాణ వే ంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్స వాలకు సంబందించి కల్యాణ వేంకటేశ్వ రుడు ఎనిమిదవ రోజు గురువారం ఉద యం శ్రీవారు రథాన్ని అధిరోహించి నగ రవీధుల్లో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తుల గోవిందనామా స్మరణతో శ్రీవారి మహారథం ముందుకు సాగి ంది. భక్తులు అడుగడుగునా శ్రీవారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. మొక్కుబడి కలిగిన భక్తులు శ్రీవారి రథంపై ఉప్పు, మిరియాలను చల్లి మొక్కును తీర్చుకున్నారు. అలాగే భక్తులు అడుగడుగునా హారతులు, నైవేద్యం సమర్పించుకున్నారు. శ్రీవారి మహారథం బజారువీధి, మెయిన్‌రోడ్డు, మెట్లవారివీధి, ఎగువ పద్మాశాలీవీధి గుండా గంగుద్ర మండపానికి 12గంటలకు చేరింది. అక్కడ నుంచి సాయంత్రం 3గంటలకు బయలుదేరి సాయంత్రం 6గంటలకు రథ మండపానికి చేరుకుంది. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరునికి వైభవంగా ఆర్జితం కల్యాణోత్స వం నిర్వహించారు. ఆర్జితం కల్యాణోత్స వంలో వేలాదిమంది భక్తులు పాల్గొని తరించారు.

అనంతరం అశ్వ వాహనంపై అధిరోహించి మంగళవాయి ద్యాల నడుమ భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొల్పారు. తర్వాత నిత్యకట్ల, మొదటి గంట, బేరితాడనము, తోమాలసేవ, శుద్ధి, నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య సంకీర్తలను వినిపించారు. రథోత్స వంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్, మాజీ సర్పంచ్ కెజి శారదమ్మ తనయులు రామన్, లక్ష్మన్, డిప్యూటీఇఓ నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితంఇన్స్ పెక్టర్ భరత్, సివిల్ డిఇఇ భాస్కర్, జయరామనాయక్, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ నరసింహులు, టిటిడి విజిలెన్స్ ఎవిఎస్ఓ రాదకృష్ణ, మోహన్‌కృష్ణ, స్థానిక డాక్టర్ దర్శిత్‌రాజ్, రాగసుధ, సిబ్బంది, టిటిడి ఇంజనీర్ ఎఇఇ గురుప్రసాద్, ఎలక్ట్రిసిటీ డిఇ రవిశంకర్, డివైఇఇ మురళీకృష్ణ, ఎఇ దొరైరాజ్, చిరంజీవి, సిఐ రవీంద్ర, ఎస్ఐలు గిరిబాబు, ఎఎస్ఐలు, సిబ్బంది, టిటిడి విజిలెన్స్, అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, నరసింహరాఘవ భట్టాచార్య, శ్రీనివాస భట్టాచార్య, వివిధ శాఖలకు చెందిన టిటిడి అధికారులు, పంచాయతీ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎపి సీడ్స్‌కు నిధుల జీవం

## ఈ సీజన్‌లో విత్తనాల సరఫరాకు సన్నాహాలు : మంత్రి, ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తిలోని ఎపి సీడ్స్‌కు కూటమి ప్రభుత్వం జీవం పోసింది. మూత దిశ నుంచి పునరుజ్జీవనం కల్పించింది.ఇక మూత తప్పదనే దశలో స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చొరవతో సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాక కార్మికులు బృందంగా ఏర్పడి వ్యవసాయశాఖ మంత్రిని కలసి తమ బాధలను రైతుల ఇబ్బందులను వివరించారు. అలాగే కమిషనర్‌తో బేటి అయ్యారు. అందరి కృషితో మరో సారి నిధుల జీవం పోసారు. ఈ సీజన్‌కు మళ్లీ సీడ్స్ కార్పొరేషన్ కళ కళ లాడనుంది**



రాష్ట వ్యవసాయశాఖ మంత్రి అచ్చెమనాయుడుతో కలసిన బృందం

శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో రైతుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఎపిసీడ్స్ కార్పొరేషన్ అప్పుల పాలైంది. మూత దశకు వచ్చింది. ఇతర రాష్ట్రాల విత్తన తాకిడిని తట్టుకోలేక పోతుంది. ఇక్కడ ఉత్పత్తి చేసే వరి వంగటం ఒక్క తమిళనాడుకే పరిమితమౌతుంది. అక్కడ తెలంగాణ విత్తనాల ధరల తాకిడికి తట్టుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో ఒక దశలు ఇక్కడి కార్పొరేషన్ మూత దశకు చేరుకుంది. గత సీజన్ నుంచి ఉత్పత్తి లేక, కార్మికులకు పని లేదు. ఈ నేపథ్యంలో పనులు కొల్పోతున్న కార్మికులు రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులను, మంత్రిని కలసి తమ బాధలను విన్నవించుకున్నారు. నిధుల విడుదలకు భరోసా ఇచ్చినట్లు సమాచారం.

### మంత్రిని కలసిన టియుసిసి బృందం

శ్రీకాళహస్తిలోని విత్తనాభివృద్ధి సంస్థకు సంబంధించి టియుసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి నరసింహామూర్తి సారధ్యంలో కార్మిక బృందం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెమనాయుడు వ్యవసాయ కార్యదర్శి మంజీర్ జీలానిని కలసి శ్రీకాళహస్తిలోని యూనిట్ బాధలను వివరించారు. శ్రీకాళహస్తిలో ఆంధ్ర ప్రదేశ్‌లో నేషనల్‌సీడ్స్ కార్పొరేషన్ ఎపి సీడ్స్ కార్పొరేషన్ 1972లో వ్యవసాయ రంగాన్నిప్రైవేటు సంప్రదాయ విత్తనాలకు బదులుగా సేంద్రీయ వ్యవసాయ పద్దతి ప్రవేశ పెట్టే విధానంలో భాగంగా ఇక్కడ బ్రాంచిని ఏర్పాటు చేసారు. ఈ సంస్థ రైతుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. వేల యూనిట్లు ఉత్పత్తి చేసే ప్రాసెసింగ్ యూనిట్లను ఆధునాతన యంత్రాలను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసారు. ఇక్కడ విత్తన శుద్ది చేసేందుకు యంత్రాలతో పాటు కార్మికులకు, వేతనంతో జీవితాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గత ఏడాదిగా యూనిట్ అప్పులతో ఇక్కడ ఉత్పత్తి చేసే వంగడాలకు గిరాకి లేక మూతపడింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక బృందం రాష్ట అధికారులను కలసి తమ గోడును విన్నవించుకోగా వారు. కూటమి ప్రభుత్వంలో మంచి రోజులున్నాయని భరోసా ఇస్తూ 'ఏపీ సీడ్స్ కార్పొరేషన్‌కు' మంచి భవిష్యత్తు కార్మికులకు మంచి రోజులు వస్తాయని హామీ ఇచ్చినట్లు తెలిసింది. దాంతో టియుసిసి బృందం ప్రదాన కార్యదర్శి జెవి నరసింహామూర్తి, ఉపాధ్యక్షులు యు.నాగేశ్వరరావు, కార్యదర్శి దొడ్ల గౌరి, శ్రీకాళహస్తి యూనిట్ అధ్యక్షులు ఎన్ ఈశ్వర్‌రెడ్డి, పి.మునెయ్య, వరలక్ష్మీ, హమాలీ యూనియన్ నాయకుల బృందం వ్యవసాయశాఖ మంత్రి కించెరపు అచ్చెమ నాయుడును కలసి నపుడు ఆయన రూ.150కోట్ల నిధులు కేటాయించినట్లు వివరించినారని తెలిపారు. శ్రీకాళహస్తి యూనిట్లో ప్రాసెసింగ్ సామర్థ్యంను పెంచుతామని రైతులు కోరుకుంటున్న వంగడాలను అందించుటకు ప్రణాళికలు రూపొందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారని వివరించారు.ఇక ఇక్కడ ఆధారపడి జీవిస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు. కార్మికులు స్పందించిన స్థాయిలో ఇక్కడ రైతులు స్పందన కరవైందనే విమర్శలు వినవస్తున్నాయి.

## తొండూరు పునరావాస భూముల వివాదానికి

# తెరదించిన హైకోర్టు తీర్పు

తిరుపతి(లీగల్), జూన్ 4 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాళెం మండలం తొండూరు గ్రామ పునరావాస భూములపై దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాజా తీర్పుతో స్పష్టత లభించింది. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ స్టేషన్ ఏర్పాటుతో భూములు కోల్పోయిన కుటుంబాలకు పునరావాస ప్యాకేజీ కిందకేటాయించిన భూములు అసైన్‌మెంట్ భూము లేనని, వాటిపై సంపూర్ణ యాజమాన్య హక్కులు కలుగవని హైకోర్టు స్పస్టం చేసింది. 1970లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెం.1024 ప్రకారం భూములు కోల్పోయిన కుటుంబాలకు పునరావాస చర్యగా భూములు కేటాయించబడ్డాయి. గవర్నర్ ఆర్డర్‌లో పేర్కొన్న షరతుల ప్రకారం ఈ భూములు వారసత్వంగా సంక్రమించవచ్చు కాని, విక్రయం లేదా బదిలీ చేయడానికి అవకాశం లేదని నిర్దేశించబడింది. తరువాత జారీ చేసిన ప్రభుత్వ మెమో ఆధారంగా కొందరు లబ్ధిదారులు పూర్తి యాజమాన్య హక్కులు తమకు సంక్రమించాయని వాదిస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కేసును విచారించిన హై కోర్టు డివిజన్ బెంచ్, గవర్నర్ ఆర్డర్ ద్వారా నిర్దేశించిన నిబంధనలను సాధారణ ప్రభుత్వ మెమో ద్వారా మార్చడం సాధ్యమ కాదని తేల్చి చెప్పింది. పునరావాస ప్యాకేజీ కింద పొందిన భూములు అసైన్‌మెంట్ భూములేనని, రెవెన్యూరికార్డులు లేదా పట్టాదారు పాసుబుక్‌లు మాత్రమే యాజమాన్య హక్కులకు ఆధారాలు కావని కోర్టు పేర్కొంది. అదే సమయంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం రీ సంప్షన్ అధికారాన్ని వినియోగించి భూములను తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే భూములను తిరిగి స్వాధీనం చేసుకునే సందర్భంలో లబ్ధిదారులకు తగిన పరిహారం చెల్లించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని కోర్టు ఆదేశించింది. ఈ తీర్పుతో తొండూరు పునరావాస భూములు వివాదానికి తెరపడడంతో పాటు అసైన్‌మెంట్ భూములకు సంబంధించిన భవిష్యత్ వివాదాల్లో ఇది కీలక మార్గదర్శకంగా నిలవనుంది.

## రెండేళ్లలో కూటమి పాలనలో

# అభివృద్ధి శూన్యం

## - వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి





గుడిపాల, జూన్ 4 ప్రభాతవార్త:

రాష్ట్రంలో రెండేళ్ళ కూటమి పరిపాలనలో అభివృద్ధి శూన్యమని చిత్తూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి ధ్వజమెత్తారు. గుడిపాలలో గురువారం వైకాపా అధిష్టానం పిలుపు మేరకు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసి విజయానందరెడ్డి మాట్లాడుతూ అధికార కూటమి ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలతో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రజల్లో ఇప్పటికే కూటమి పాలన పట్ల వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆధ్వర్యంలో వైకాపా విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయం అన్నారు. ఈ మాజీ ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, వైకాపా నాయకులు రజనీకాంత్, మధుసూదన్‌రాయల్, ప్రకాష్, జనార్ధన్, చిట్టిబాబు, కృష్ణమూర్తి, భాను, విజయ్, పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి దోహదపడే పరిశోధనలు జరగాలి

## ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ

తిరుపతి విద్య జూన్ 4 ప్రభాత వార్త

ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల, తిరుపతిలో జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగానికి చెందిన పరిశోధన విద్యార్థుల పరిశోధన అంశాలపై మూడు రోజులపాటు నిర్వహించనున్న చర్చా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ కళాశాలలు, పరిశోధన కేంద్రాలకు చెందిన పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ వర్చువల్ విధానంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ రంగం ప్రస్తుతం వాతావరణ మార్పులు, నీటి కొరత, తెగుళ్లు, దిగుబడుల స్థిరత్వం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనువుగా ఉండే కొత్త విత్తన రకాల అభివృద్ధి, జన్యు ప్రజనన పద్ధతులపై పరిశోధనలు చేపట్టాలని సూచించారు. రైతుల అవసరాలు, వారు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఉపయోగపడే పరిశోధన అంశాలను ఎంపిక చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.విశ్వవిద్యాలయ పీజీ డీన్ డాక్టర్ పి. మునిరత్నం మాట్లాడుతూ, పరిశోధన విద్యార్థులు నైతిక విలువలను పాటిస్తూ శాస్త్రీయ దృక్పథంతో పరిశోధనలు నిర్వహించాలన్నారు. పరిశోధనల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, సమాజానికి ఉపయోగపడే ఫలితాలను సాధించాలని సూచించారు. పరిశోధనల ద్వారా లభించిన ఫలితాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక జర్నళ్లలో ప్రచురించేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు తమ మార్గదర్శకుల పర్యవేక్షణలో పరిశోధన అంశాలపై విస్తృతంగా చర్చించి, సమగ్ర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు.కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. రెడ్డిశేఖర్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగ అభివృద్ధిలో పరిశోధనల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. వసుంధర పరిశోధన విద్యార్థులకు కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ఎల్.వి. సుబ్బారావు, డాక్టర్ దేశ్‌పాండే, డాక్టర్ ఇంజరప్పు, డాక్టర్ కృష్ణారెడ్డి పరిశోధన అంశాల ఎంపిక, ప్రయోగాల నిర్వహణ, ఫలితాల విశ్లేషణపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.మూడు రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థులు తమ పరిశోధన ప్రతిపాదనలను సమర్పించి నిపుణుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నారు. ఈ చర్చల ద్వారా పరిశోధనల నాణ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిధిలోని ప్లాంట్ బ్రీడింగ్ పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యోగాంధ్రను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్..

తిరుపతి కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త:..



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా జూన్ 07 నుండి జూన్ 20 వరకు రెండు వారాలు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయం తో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ వినతుల పరిష్కారం, జలాధార - జలహారతి, యోగాంధ్ర, పాఠశాల పునః ప్రారంభం, తదితర కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే మండల స్థాయి పిజిఆర్ఎస్ కు వచ్చే సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, మండల స్థాయిలో సమస్యల పరిష్కారం పై అలసత్వం చూపుతున్న కారణంగా జిల్లా స్థాయిలో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కు వినతులు పోటెత్తుతున్నాయన్నారు. జిల్లాలో ఏప్రిల్ 6 నుండి జూన్ 1 వరకు సుమారు 9 వారాల పాటు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మండల స్థాయిలో ఒక్క దరఖాస్తు కూడా అందకపోవడం శోచనీయమన్నారు. తహాశీల్దార్ లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమం పై అవగాహన కలిగించాలన్నారు. పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జలాధార - జలహారతి కార్యక్రమం ద్వారా జిల్లాలో డ్వామా, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మిగిలిన కార్యక్రమాల కంటే ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 80 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన పనులు శుక్రవారం లోపు పూర్తి చేయాలన్నారు. భూగర్భ జల మట్టం గత సంవత్సరం తో పోల్చుకుంటే కొంత తక్కువగా ఉన్నదని, జలాధార - జలహారతి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ పనులు చేపట్టి భూగర్భ నీటి మట్టం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఏపిఓ, ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ లు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా చేపట్టిన జలధార -జల హారతి పథకం లో భాగంగా మండల పరిధిలో చేపట్టిన నీటి సంరక్షణ పనుల పై ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, తహాశీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ లు, డ్వామా ఏ పి డి లు, ఏ పి ఓ లు, సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు

# అదుపుతప్పి కారును ఢీకొట్టిన ఐచర్



## ఆగివున్న లారీని ఢీకొట్టిన మరో లారీ
## ఒకరు దుర్మరణం .. ఇద్దరికి తీవ్రగాయాలు





చంద్రగిరి, జూన్ 4 ప్రభాతవార్త:

నిద్రలేమితో వాహనాన్ని నడిపి మరో వ్యక్తి ప్రాణాలను హరించిన దుర్ఘటన బుధవారం అర్ధరాత్రి ఐతేపల్లి సమీపంలో చోటుచుకున్నది. వివరాలను పరిశీలిస్తే.. విజయవాడ నుండి బెంగుళూరుకు వెళుతున్న ఐచర్ (మినీ లారీ) వాహనం డ్రైవర్ నాగేశ్వర్ రావు (50) పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి ఐతేపల్లి సమీపంలో నిద్రలేమి, అతివేగం కారణంగా వాహనాన్ని అదుపు చేయలేని దుస్థితిలో డివైడర్‌ను అధిగమించి అటువైపు ఎదురుగా వస్తున్న కారును బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బెంగుళూరు నుండి తిరుపతి వస్తున్న జీవకోనకు చెందిన కారు డ్రైవర్ రాజ్‌కుమార్ (35), కారులోని వెంకటేష్ నాయుడు (52) తీవ్రగాయాలపాలయ్యారు. అదేవిధంగా ఐచర్ డ్రైవర్ తన వాహనంలో చిక్కుకుపోయి తీవ్రగాయాలపాలయ్యాడు. ఈ ప్రమాదంతో ట్రాఫిక్ స్థంభించి వాహనాలు ఆగిపోయిన నేపథ్యంలో వేగంగా వచ్చిన లారీ ఆగివున్న మరో లారీని ఢీకొట్టింది. దీంతో వరుసగా వాహనాలు ముందున్న వాహనాలను ఢీకొట్టాయి. ప్రమాద సమాచారం అందుకున్న ఎస్ఐ మురళీమోహన్, ఇతర సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని ప్రమాదానికి గురైన కారులోని, ప్రమాదానికి కారణమైన లారీలలోని క్షతగాత్రులను స్థానికుల సహాయంతో వెలికితీసి ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను 108 ద్వారా తిరుపతి రుయాకు తరలించి, యుద్ధప్రాతిపదికన క్రేన్ తెప్పించి ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డుపై తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. 108 ద్వారా తిరుపతి రుయాకు తరలిస్తుండగా మార్గ మధ్యలో కారు డ్రైవర్ రాజ్‌కుమార్ మృతి చెందాడు. ఎస్ఐ మురళీమోహన్ రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రెండేళ్ల వెన్నుపోటుపై...వైసీపీ దండయాత్ర

### -సన్నారెడ్డి ఆధ్వర్యంలో కదం తొక్కిన వైసీపీ కార్యకర్తలు




చిట్టమూరు, జూన్ 4, ప్రభాతవార్త గడచిన రెండేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా పదే పదే పలు సందర్భాల్లో సాక్షాత్తు ముఖ్యమంత్రి తమ పథకాలు సూపర్ సక్సెస్ అయినట్లు చెప్పుకోవడంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన పిలుపుమేరకు చిట్టమూరులో వైసిపి కార్యకర్తలు, నాయకులు గురువారం తమ దండయాత్రను కొనసాగించారు. మండల వైసీపీ కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల కూడలి ప్రాంతమైన కొత్త గుంటకు చేరుకుని బ్యానర్లు, ఫ్లెక్సీలతో తమ నిరసన కార్యక్రమాన్ని తెలియ జేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో ఆచరణ సాధ్యం కానీ సూపర్ సిక్స్ వంటి హామీలను ప్రజలకు ఇచ్చి వారికి వెన్నుపోటు పొడిచి ఒక్క హామీని కూడా నిలబెట్టుకోక పోవడంలో పూర్తిగా విఫలమయ్యారని వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు నాటి ముఖ్యమంత్రి జగన్ నాడు నేడు కార్యక్రమం ద్వారా సర్కారు బడుల రూపురేఖలను మార్చడమే కాకుండా అమ్మ ఒడి పథకాన్ని క్రమం తప్పకుండా తల్లుల ఖాతాలలో నిధులను జమ చేసి వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఇప్పటికే చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే ఆ పార్టీకి బుద్ధి చెబుతారన్న కాలం ఎంతో దూరంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బివి రమణయ్య, రవీంద్రరెడ్డి, కామిరెడ్డి కస్తూరిరెడ్డి, మాచిరెడ్డి సుధీర్ రెడ్డి, పేట రాజారాంరెడ్డి శ్రీహరిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి జనార్దన్ రెడ్డి, పెళ్లూరు కరుణాకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి, కోదండ రామిరెడ్డి, ఫకీరయ్య, చెప్పల వెంకటయ్య, గంగాల రమణయ్య వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక నెలలో నాలుగు పరిశీలనలు కార్యక్రమం



చిట్టమూరు, జూన్ 4 ప్రభాతవార్త: మండల పరిధిలోని గుణపాడు గ్రామంలో శుక్రవారం గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, జిల్లా అధికారులు, మండల అధికారులు ఒక నెల, నాలుగు పరిశీలనలు కార్యక్రమం జరుగుతుందని తాసిల్దార్ రామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో పాటు సూళ్లూరుపేట ఆర్డీవో చిట్టమూరు మండల వివిధ శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. శాసనసభ్యులు కార్యక్రమానికి హాజరై ప్రజా విన్నపాలు స్వీకరించి త్వరితగతన సమస్య పరిష్కారం అయ్యేందుకు అధికారుల ద్వారా కృషి చేస్తారన్నారు. చిట్టమూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల భూ సమస్యలు, తదితర సమస్యలు కలిగిన బాధితులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కేత్ బచావో అభియాన్... కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్

చిట్టమూరు, జూన్ 4 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేతు బచావో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేసేందుకు తమ వంతు పాత్ర పోషించాలని మండల వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో స్థానిక ఎంపీలు మరియు ఎమ్మెల్యేల భాగస్వామ్యంతో అధికారికంగా ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమం జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు నెల రోజుల పాటు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో వారానికి 5రోజుల చొప్పున నిర్వహించాలని తెలియజేసారు. 20రోజుల్లోగా అన్ని రైతు కుటుంబాలను ఈ కార్యక్రమం పరిధిలోకి తీసుకొచ్చి దీనికి అనుగుణంగా జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతి ఆర్‌ఎస్‌కే పరిధిలో రోజువారీ లక్ష్యాలను నిర్దేశిస్తారన్నారు. క్షేత్రస్థాయి బృందాల ఏర్పాటు ప్రచార బృందంలో వారు సభ్యులుగా ఉంటారన్నారు. కెవికె, ఏఎన్‌జిఆర్ఏయు శాస్త్రవేత్తలు, డిఆర్‌సి/ ఏటిఎంఏ సిబ్బంది మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, సిఆర్‌పి-ఎన్ఎఫ్ (సహజ వ్యవసాయం) సిబ్బంది ఎస్ఈఆర్‌పి, పంచాయతీరాజ్, నిగ్రాని సమితి ప్రతినిధులు, ప్రగతిశీల రైతులు. ముఖ్యమైన ప్రచార అంశాలు తెలియజేస్తారన్నారు. ఈ క్రమంలో సమతుల్య ఎరువుల వాడకం భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలను సమతుల్యంగా వాడటంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎల్-నినో ప్రభావంపై అవగాహన కల్పించి, దాని నష్టాలను అధిగమించడానికి రైతులకు తగిన మార్గదర్శకత్వం వహించేలా వ్యవసాయ శాఖ ముఖ్య పాత్ర పోషించాలన్నారు.

## విత్తన గుళికల తయారీపై రైతులకు అవగాహన



చిట్టమూరు, జూన్ 4 ప్రభాత వార్త: మండల పరిధిలోని అరవపాలెం రైతు సేవ కేంద్ర పరిధిలో ఎఫ్ఎంటి బాబా సాహెబ్, ఐసిఆర్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సామూహికంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బందిచే విత్తన గుళికల తయారీపై రైతు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎంటి బాబాసాహెబ్ మాట్లాడుతూ పిఎండిఎస్ విత్తనాలు వేయడం వలన నేలతల్లి గుల్ల భారడం తో పాటు వేరు వ్యవస్థ సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రైతు సేవా కేంద్రాల పరిధిలోనే ప్రకృతి వ్యవసాయ పరిధిలో నియమింపబడ్డ సిబ్బందిచే పీఎండిసి విత్తనాల సేకరణ రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. 2026 ఖరీఫ్ సీజన్లో శాస్త్రజ్ఞులు సూచనల మేరకు ఎల్ నినో ప్రభావం వల్ల ఎండలు తీవ్రతరం అవుతున్నాయని పిఎండిసి విత్తనాలు చల్లడం వలన వర్షం పడిన తర్వాత మొలకలు వచ్చి తద్వారా భూమి పంటచే కప్పి వేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో తమ భూములను 365 రోజులు వివిధ రకాల పంటలతో సాగు చేయడం ద్వారా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో పాటు నేల స్వభావము మెరుగుపడుతుందన్నారు. అరవపాలెం వ్యవసాయ సహాయకులు సునంద ఆధ్వర్యంలో ప్రకృతి విభాగ సిబ్బంది 18 రకాల విత్తనాలైన మొక్కజొన్న, సజ్జ, కంది, మినుము, పెసలు, అలసంద, అలుము, ఉలవలు, కొరలు రాగులు, గోగులు తదితర విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి బంక మట్టి మిశ్రమంలో కలిపి ఘన జవామృతంతో పూర్తిగా కలపడం ద్వారా విత్తన గుళికలు తయారవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు ఎస్కే నాగూర్, శ్రీహరిబాబు, మధు, గోపాలయ్య, సుమతి, నిరోషా, సాయిలత అమ్ములు, మణెమ్మలతో పాటు సచివాలయ సిబ్బంది భారతి, సుజాత, వినోద్, ఏఎన్ఎం సక్కుబాయి రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు



బాలాయపల్లి, జూన్ 4, ప్రభాతవార్త మండలంలోని జయంపు గ్రామానికి చెందిన చిత్తూరు నరసింహులు రెండు రోజుల నుండి కల్పించడం లేదని పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు. నరసింహులు జయంపు జడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. నరసింహులు కనిపించడం లేదని పోలీసులకు సంరక్షకుడు బ్రహ్మయ్య ఆన్లైన్లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి నరసింహులుకు తల్లిదండ్రులు లేరు. విద్యార్థి నరసింహులు అదృష్టంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బొక్కసం పాళెం పంచాయతీకి కేంద్రం సత్కారం




శ్రీకాళహస్తిరూరల్, జూన్ 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం బొక్కసం పాళెం సేవలకు కేంద్రం పురస్కారం లభించింది. ఉత్తమ సేవలందించటంలో చూపిన శ్రద్ధకు గుర్తింపు లభించింది. పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన తరువాత పంచాయతీల తీరు తెన్నులు మారాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలం బొక్కసం పాళెం పంచాయతీలో మహిళల చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి వారి ఆర్థిక స్థితి గతులను మెరుగు పరచుకున్నారు. దాంతో 'ఐకేంద్రం దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సత్‌త్ వికాస అవార్డు(ఉమెన్ ఫ్రెండ్లి పంచాయతీ అవార్డు)కు ఎంపిక చేసారు. ఈ మేరకు ఇక్కడ మహిళలు ఎలా అభివృద్ధికి ఊతం ఇస్తున్నారు? అనే అంశాన్ని కేంద్ర,రాష్ట్ర,జిల్లా బృందాలు గ్రామాన్ని సందర్శించాయి. ఇక్కడ మహిళలు ఒక్క అంశాన్నే కాకుండా పాడి అభివృద్ధి, కూరగాయల వ్యవసాయం, అలాగే అనుబంధ పరిశ్రమల ఏర్పాటు చేయటం గమనించిన కేంద్ర బృందం ఈ పంచాయతీని ఎంపిక చేసారు.

**న్యూఢిల్లో పురస్కారం:**

శ్రీకాళహస్తి మండలం బొక్కసం పాళెం పంచాయతీని ఉమెన్ ఫ్రేండ్లి పంచాయతీ అవార్డుకు ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లిలో సత్కారాన్ని ఏర్పాటు చేసారు. బుధవారం ఐకేంద్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, తిరుపతి డిపిఓ సుశీలాదేవి, శ్రీకాళహస్తి డెప్యూటి ఎంపిడిఓ పద్మజ బొక్కసంపాళెం పంచాయతీ కార్యదర్శి విజయకృష్ణలు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పంచాయతీ బొక్కసం పాళెం మహిళా రైతులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రతిభ ఉ ంటే ఏ నాటికైనా గుర్తింపు వస్తుందనటానికి బొక్కసం పాళెం పంచాయతీ మహిళలు ఓ సూచిక అని చెప్పవచ్చు

## వైసీపీ నిరసనలో పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు

పెళ్లకూరు, జూన్ 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలులో వైఫల్యం చెందిందని వైయస్సార్సీపి పార్టీ "వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమం ద్వారా నిరసనలు తెలియజేయాలని మండలంలో ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చింది. శుక్రవారం నాడు జరిగే ఈ నిరసన కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు అందరూ మండలంలోని పెళ్ళకూరులో స్థానికంగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర ఉదయం ఎనిమిది గంటలకు చేరుకుని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు



దొరవారిసత్రం, జూన్ 4 ప్రభాతవార్త: దొరవారి సత్రం మండలం వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి శ్రేణులు వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టివల్ అమలు పరచడంలో విఫలమైందని ప్రజలను నమ్మించి మోసం చేసిందని వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు మునస్వామి నాయుడు విమర్శించారు. ఏ ఒక్క పథకం ప్రజలకు అందలేదని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి మోసపోయారని రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలను తగలబెట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు రాహుల్ రెడ్డి, సురేష్ రెడ్డి, వేమిరెడ్డి రజినీ, రాకేష్ యాదవ్, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వంటల అక్కలకు...ప్రత్యేక శిక్షణ కార్యక్రమం



పెళ్లకూరు, జూన్ 4 ప్రభాతవార్త :మండలంలో మధ్యాహ్న భోజనం పథకంలో వంటలు చేసే సిబ్బందికి పోషకాహారం పోర్టిఫైడ్ ఆహారాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని పెళ్లకూరులో స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ అరుణ కుమారి పాల్గొని పోర్టిఫైడ్ ఆహారాల వినియోగం, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, సరైన వంట విధానాలు ఆహార పరిశుభ్రత ప్రమాణాలుపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు కస్తూరయ్య, శంకరయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొని శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## బేకరీపై శానిటరీ అధికారుల దాడులు

### మిక్చర్‌లో పురుగులు : రూ.3 వేలు జరిమానా



పలమనేరు, జూన్ 4, ప్రభాతవార్త: పలమనేరు జవిళివీధిలో మంజునాద్ థియేటర్ ఎదురుగా ఉన్న అక్షయ బేకరీపై గురువారం మధ్యాహ్నం శానిటరీ అధికారులు దాడులు నిర్వహించారు. మిక్చర్‌లో పురుగులు ఉన్నట్లు తెలియడంతో బేకరీ నిర్వహకులకు రూ.3 వేలు జరిమానా విధించారు. పలమనేరులో దాదాపు 50 వరకు స్వీట్‌షాపుల్ళ బేకరీలు ఉన్నాయి. ఐతే కొత్తగా వచ్చిన సరుకును పక్కన బెట్టి వారం రోజుల పాటు నిల్వ వున్న పాత స్వీట్లు, బిస్కెట్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అక్షయ బేకరీలో మిక్చర్‌లో పురుగులు ఉన్నట్లు తెలుసుకొని కొనుగోలు చేసిన వ్యక్తి వెంటనే మున్సిపల్ కమీషర్‌కు, శానిటరీ అధికారికి ఫిర్యాదు చేశాడు. వెంటనే అధికారులు దాడి చేసి బేకరీలో స్టాకును పరిశీలించి పురుగులు ఉనన మాట వాస్తవమైనని నిర్ధారించారు. మరో సారి ఇలా జరిగితే దుకాణలం లైసెన్సు రద్దుచేపి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## హాస్టల్ విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త: సాంఘీక సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించేలా వారిని సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో సాంఘీక సంక్షేమ హాస్టళ్ళ టెన్త్ ఫలితాలు, హాస్టళ్ళ నిర్వహణపై గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులను మంచి ఫలితాలు వచ్చే విధంగా తీర్చిదిద్దాలన్నారు. భవిష్యత్తులో సంక్షేమ హాస్టళ్ళపై ప్రత్యేక అధికారుల ద్వారా మరింత విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తా మన్నారు. క్రమశిక్షణ, విద్యా సంబంధిత అంశాలు, మద్యం, మత్తు పదర్థాల వినియోగ నియంత్రణ వంటి ప్రమాణాల ఆధారంగా హాస్టళ్ళను ఎ,బి,సి,డి కేటగిరిలుగా వర్గీకరించడం జరుగుతుందన్నారు. ఈ వర్గీకరణ విధానంను ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఈ నెల నుండి అమలు చేయాలని ఆదేశించారు. మళ్ళీ 3 నెలల అనంతరం సమీక్షా సమావేశం నిర్వహిస్తానని, అప్పటికీ పనితీరులో ఆశించిన పనితీరు కన్పించకుంటే సంక్షేమ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ జిల్లా సగటు ఉత్తీర్ణత శాతం కంటే తక్కువ ఫలితాలు సాధించిన 15 వసతి గృహాల హాస్టల్ సంక్షేమ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఎస్సీ సంక్షేమశాఖ అధికారి రబ్బానీభాషా, సంక్షేమ హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్యాలు కట్టడి

### - స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణ




చిత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త: సమాజంలో మాదకద్రవ్యాలు కట్టడికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సూర్య నారాయణ పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన మహిళలను ఉద్దేశించి ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ రకాల మత్తు పదర్థాలను ప్రలోభాలకు గురి చేసి వినియోగించేలా చేస్తున్నారని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా వుండాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యంను దెబ్బతీయడమే కాకుండా విద్య, ఉపాధి, కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంద న్నారు. ఒకసారి మత్తు పదర్థాలకు బానిసైన వ్యక్తి జీవితంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వుంటుందని, జీవితం నేరాల వైపు మళ్ళే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎవరైనా మాదరద్రవ్యాలను విక్రయిస్తున్నా, నిల్వ వుంచినా, వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన సత్వరం పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో మెప్మా పిడి నాగేశ్వరరావు, మెప్మా ప్రతినిధులు, ఆర్‌పి సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి ఆర్‌కె రోజా



నిండ్ర, జూన్ 4 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గురువారం మాజీ మంత్రివర్యులు ఆర్‌కె రోజా గంగమ్మను దర్శించుకున్నారు. గంగమ్మకు మాజీ మంత్రి ఆర్‌కెరోజా చీర,సారె,పూలమాల సమర్పించినారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగమ్మను రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా వుండాలని,వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు పుష్కలంగా ఆభివృద్ధి చెందాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దీపాజలంధర్‌రాజు, వైకాపా యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,నాయకులు బాబురెడ్డి, సెల్వం, మేరీజయరామ్, మురళీ,రేవతి మునస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలి




తడ,జూన్ 4 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం వంట వాళ్లు, సహాయకులుకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయ విహాణి చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అక్కంపేట ఏపీ మోడల్ హైస్కూల్ నందు నిర్వహించారు ఈ శిక్షణలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, బలవర్ధక పోషకాలతో కూడిన పదార్థాలు తయారీ, సరైన వంట విధానాలు, ఆహార నిల్వలు ఆహార పరిశుభ్రత ప్రమాణాలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా వారు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి, పిల్లలకు నాణ్యమైన, సురక్షి తమైన మరియు పోషకాహారంతో భోజనం అందించేందుకు అవసరమైన అవగాహనను ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం అసోసియేట్ జి.పద్మశ్రీ, తడ మండల విద్యాశాఖ అధికారులు యమ్ఈఓ కె.జె వేములు సిఆర్ఎమ్‌టి లు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. వంటల పోటీలు నిర్వహించి యమ్ఈఓ సార్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది

## ఇంటర్మీడియట్‌కు ప్రవేశాలకు దరఖాస్తులు

వాకాడు, జూన్ 4 ప్రభాతవార్త: వాకాడులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చేరుటకు ఖాళీలు ఉన్నది. జూనియర్ సిఈసి నందు 16, జూనియర్ ఎంఈసి నందు 30 ఖాళీలు ఉన్నదని కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్ పేర్కొన్నారు. జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్షకు హాజరైన, హాజరు కాని విద్యార్థులు పదవ తరగతి మొదటి ప్రయత్నంలోనే పాస్ అయిన విద్యార్థులు ఆసక్తి ఉన్న వారు వాకాడు గురుకుల పాఠశాల, కళాశాల, ప్రిన్సిపాల్‌ని సంప్రదించి తమ యొక్క అప్లికేషన్స్ ఇవ్వవల్సిందిగా కోరారు.

## గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడివో



వాకాడు, జూన్ 4 ప్రభాత వార్త: మండలంలోని బాలిరెడ్డి పాలెం, నెల్లిపూడి గ్రామాల లోని గురువారం ఎంపీడీవో సాయి ప్రసాద్ తనిఖీ చేశారు. ఆయా సచివాలయంలోని సెన్సెస్, తల్లికి వందనం అక్ష రాంధ్ర మొదలుకు సర్వేలపై ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందస్తుగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి విధులకు హాజరుకు అయి సర్వేలను పూర్తిచేయాలని హెచ్చరించారు. నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. మండలంలోని బాలి రెడ్డిపాలెం, నెల్లిపూడి సర్వేలో వెనక అందులో ఉన్నారని తప్పనిసరిగా నిర్ణీత సమయానికి సర్వేలు పూర్తి చేయాలని మరొకసారి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చి అందజేశారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు రైతులతో జేసి సమావేశం

వాకాడు, జూన్ 4 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ లోని వాకాడు మండలంలో వున్న దుగరాజపట్నం పోర్టు నిర్మాణానికి భూములు ఇవ్వనున్న రైతులకు పరిహారం గురించి, సందేహాలు నివృత్తి కోసం జాయింట్ కలెక్టర్ అధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశామని తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ వాకాడు మండల పరిధిలోని పామంజిలో 423.85 ఎకరాలు, వాలమేడులో 380.47 ఎకరాలు, 287.21 ఎకరాలు, పాతేటిపాళెంలో 226.00 ఎకరాలు, అందలమాల గ్రామంలో 0.32 ఎకరాలు, వాగ్రు అనే తూపిలిపాళెంలో 504.55 ఎకరాలు, భూసేకరణ చేయడానికి ప్రాథమిక ప్రకటన జారీ చేయడం జరిగిందని వాకాడు తహశీల్దారు సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. అందువల్ల రైతులతో భూనష్టపరిహారం సంబంధించి అభిప్రాయసేకరణ కోసం సూళ్లూరుపేట భూసేకరణ అధికారి, రెవెన్యూ డివిజినల్ అధికారి అధ్యక్షతన జిల్లా సంయుక్త కలెక్టర్, తిరుపతి వారి ఆధ్వర్యంలో వాకాడు తహశీల్దారు కార్యాలయంలో ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు. అందువల్ల ఆయా గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులు భూసేకరణ విషయమై ఏవైనా సందేహాలు, నష్ట పరిహారం మంజూరు కోసం అభిప్రాయాలు తెలియజేయడం కోసం ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేశారు.

## గర్భవతులకు పౌష్టికార ఆహారం : ఎమ్మెల్యే




బాలాయపల్లి, మే 4 ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, చిన్నారులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమృద్ధిగా పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన అంగన్వాడి వర్కర్స్ ఆయాలకు టిడిపి కార్యాలయంలో నియామక పత్రాలు పంపిణీ చేశారు. గత వైసిపి ప్రభుత్వం అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసినట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శంషాద్ బేగం, పార్టీ నాయకులు కోటేశ్వర్‌రెడ్డి, మంకు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం

బాలయపల్లి, మే 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ ఆరోపించారు. వెంకటగిరి పట్టణం ఎన్‌జేఆర్ విగ్రహం కూడలిలో వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమంలో భాగంగా నిరసన తెలిపి, కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో జిరాక్స్ ప్రతులను దద్దం చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు మామకు వెన్నుపోటు పొడవడం కాకా ప్రజలను కూడా మోసం చేశాడని విమర్శించారు. ఎన్నికల ముందు అలుకాని హామీలను ఇచ్చి ప్రజల దగ్గర ఓట్లు వేసుకొని నెరవేర్చలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, పట్టణ వైసీపీ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కళ్యాణి, పూజారి లక్ష్మి, శ్రీనివాసులురెడ్డి సుబ్బారావు, శంకరయ్య, నాయకుడు దశరథరామిరెడ్డి, రాజారెడ్డి, కళ్ళు సతీష్, అల్లంసాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన సీఎం



బాలాయపల్లి, మే 4 ప్రభాతవార్త: మామకు రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని, వైసీపీ నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన బాలాయపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని నియోజకవర్గ పరిశీలకులు రామ్‌కుమార్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం శుభపరిణామని అన్నారు. బాబు షూరిటీ, మోసం గ్యారంటీ, సూపర్ సెవెన్ సూపర్ ఫ్లాప్ కరపత్రాలను పంచిపెట్టారు. సూపర్ సిక్స్ కరపత్రాలను చెత్తకుండీలో వేసి తగులబెట్టారు. మహిళలకు రూ.1500 ఇస్తామన్న హామీని నెరవేర్చలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, తల్లికి వందనం సహా ఇంకా పలు హామీలు నెరవేర్చలేదని రామ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. మోసపూరిత హామీలు ఇచ్చిన చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈనెల 12న వెంకటగిరిలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని ర్యాలీగా చేపడుతున్నట్లు తెలిపారు. వైసీపీ నేతలు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు నరేంద్ర, చప్పిడి గాయత్రి, వాన పార్వతి, వేమురు వెంకటరమణారెడ్డి, కాటూరు ప్రసాద్ రెడ్డి, సముద్రాల శంకరయ్య, వెందోటి కార్తీక్ రెడ్డి, విజయ్ కుమార్, కృష్ణమ నాయుడు, సముద్రాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

### - యాతనూరు గ్రామంలో విషాదఛాయలు



బాలయపల్లి, మే 4 ప్రభాతవార్త: మండలంలోని యాతలూరు గ్రామానికి చెందిన నాగోలు ప్రసాద్ రెడ్డి(35) విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. పంట పొలాల్లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి ప్రసాద్ రెడ్డి మృతి చెందారు ప్రసాద్‌రెడ్డి మృతితో యాతనూర్ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడు ప్రసాద్‌రెడ్డికి, భార్య బాబు ఉన్నారు. మృతుడు ప్రసాద్ రెడ్డి శవాన్ని వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్వీయూలో పట్టపగలే మట్టి మాఫియా బరితెగింపు



తిరుపతి విద్య, జూన్ 4 (ప్రభాతవార్త)
ఎస్వీయూ పరిధిలో అక్రమంగా గ్రావెల్ మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియాను ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అడ్డుకున్నారు. విశ్వవిద్యాలయంలోని ఇంటర్నేషనల్ హాస్టల్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, ఎన్ఎల్ఎస్ఏ జాతీయ అధ్యక్షుడు సుందర్ రాజు, జీఎన్ఎస్ వ్యవస్థాపకుడు శివశంకర్ నాయక్, ఓబీసీ సంఘ వ్యవస్థాపకుడు ఉత్తరాది విజయ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో భద్రతా వైఫల్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కామర్స్ విభాగంలో ఎనిమిది ఎయిర్ కండిషనర్లు చోరీకి గురైన ఘటన మరువకముందే, ఇప్పుడు పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కాంట్రాక్టర్ కేఎల్ ప్రసాద్ పేరుతో కొందరు వ్యక్తులు గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 30 అడుగుల లోతు వరకు తవ్వకాలు నిర్వహించి, దాదాపు 50 టిప్పర్ల గ్రావెల్ మట్టిని తరలించినట్లు ఆరోపించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ, ట్రాక్టర్‌ను అడ్డగట్టారు. మట్టి తరలిస్తున్న వారిని ప్రశ్నించగా, విశ్వవిద్యాలయ అధికారుల అనుమతితోనే పనులు చేస్తున్నామని చెప్పారని, అయితే సంబంధిత అధికారులను సంప్రదించగా అలాంటి అనుమతి ఇవ్వలేదని తేలిందని తెలిపారు. విశ్వవిద్యాలయ ఇంజనీర్ తాండవ కృష్ణను సంప్రదించగా, మట్టి తరలిస్తున్న వారితో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసినట్లు వెల్లడించారు. పట్టపగలే ఇంత పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు, మట్టి తరలింపు జరుగుతున్నప్పటికీ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు స్పందించకపోవడం విచారకరమని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. విశ్వవిద్యాలయ ఆస్తులను దోచుకుంటున్న మట్టి మాఫియాను గుర్తించి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై వైసీపీ నిరసన




కేవీబీ పురం, జూన్ 4 ప్రభాతవార్త:
చంద్రబాబు అబద్ధపు హామీలతో గద్దెనెక్కి నేటితో రెండు సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వైసీపీ పార్టీ ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్తనూకతోటి రాజేష్ సూచనలతో మండల పార్టీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో కేవీబీ పురంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ హామీలతో ప్రజలను మభ్యపెట్టి వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు ప్రజలను, పాలనను గాలికి వదిలేసి తాను ఇచ్చినటువంటి హామీలను మరచిపోయి ప్రతిపక్ష పార్టీ నాయకులపైన అక్రమ కేసులు బనాయించడం తప్ప ఈ రెండేళ్ళలో ఆయన ప్రజలకు చేసేంది ఏమీ లేదని ఆయన ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్, జడ్పీటీసీ మూర్తి, మునెమ్మ, ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యదర్శి లాల్‌బాబు యాదవ్, చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రామ్మోమన్‌వర్మ, కేవీబీ పురం ఎంపీటీసీ అయ్యప్పరెడ్డి, మాజీ సర్పంచ్ గిరిబాబు, మండల బీసీసెల్ అధ్యక్షులు హరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్, జిల్లా వలంటీర్ల సంఘం సభ్యులు పర్వతాల బాలసుబ్రహ్మణ్యం, మాజీ జడ్పీటీసీ డేవిడ్, మండల పరిశీలకులు మణి, మాజీ సర్పంచ్ చిరంజీవి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

నాగలాపురం, జూన్ 4 ప్రభాతవార్త:



నాగలాపురం పడమర హరిజనవాడకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు సుధా తండ్రి కొల్లన్ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం కొల్లన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు ఎస్.ఎం.సురేష్, మాజీ ఎంపీపీ మురళి, పరశురామ్, యువరాజ్, నాయకులు పాల్గొన్నారు.

## సంకల్ప సిద్ధి వినాయక ఆలయంలో
### భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థి మహోత్సవం



తిరుపతి, జూన్ 4 ప్రభాతవార్త:
తిరుపతి వినాయక సాగర్‌లో వెలసిన సంకల్ప సిద్ధి వినాయక స్వామి ఆలయంలో గురువారం సాయంత్రం సంకటహర చతుర్థి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. విఘ్నాలను తొలగించి, భక్తుల సంకల్పాలను సఫలం చేసే విఘ్నేశ్వరుని అనుగ్రహం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గణపతిని ఆరాధించడం ద్వారా జీవితంలోని అడ్డంకులు, కష్టాలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని భక్తుల బాధలను నివారించి శ్రేయస్సు ప్రసాదించే దివ్యమైన పర్వదినంగా ఈ చతుర్థికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సందర్భంగా స్వామివారికి వేద మంత్రోచ్చారణల మధ్య పవిత్ర అభిషేకాలు నిర్వహించి, సుగంధ ద్రవ్యాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు, మహా నైవేద్య సమర్పణలు జరిపి భక్తులకు దివ్య దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ప్రాంగణమంతా గణపతి నామస్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలను భక్తిపూర్వకంగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు సురేష్ స్వామి, ఆలయ ధర్మకర్త కొండేచంగా రెడ్డి, కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, డీపీ ఆనంద్, చంద్రబాబు నాయుడు, లోక ప్రభాకర్ నాయుడు, మిట్టపల్లి బ్రహ్మానందం ప్రసాద్, శాంతిప్రియ, రత్నజ కినీశా రెడ్డి, తన్విష్ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు..

## ప్రజా రవాణాలో భద్రత మరింత పటిష్టం
### - ఆటోడ్రైవర్లకు స్టిక్కర్లను పంపిణీ చేసిన ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు

చిత్తూరు, జూన్ 4 ప్రభాతవార్త:
ప్రజా రవాణాలో ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు ప్రజా రవానా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయత, సాంకేతిక ఆధారిత భద్రతా ప్రమాణాలను పెంపొందించే లక్ష్యంతో పోలీసుశాఖ 'జన విశ్వాస్-సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు' కార్యక్రమంను అమలు చేస్తోందని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు గురువారం చిత్తూరు నగర పరిధిలోని ఆటో డ్రైవర్లకు 'జన విశ్వాస్-సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు' కార్యక్రమంలో ఆటోలకు ప్రత్యేక భద్రతా స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ ఎస్పీ ఆలోచనల మేరకు ప్రజల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తూ సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి ప్రజా రవాణాను మరింత సురక్షితంగా మార్చడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు సైతం ఈ కార్యక్రమంకు సహకరించి ఆటో ప్రయాణాల సమయంలో ఈ వ్యవస్థ ద్వారా అందుబాటులో వున్న భద్రతా సౌకర్యాలను వినియోగించుకోవాలని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు కోరారు.

## దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

వరదయ్యపాలెం, జూన్ 4 ప్రభాతవార్త :



మండల వైసీపీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.టెక్.బాబు పాల్గొన్నారు. వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ సూచనలతో సత్యవేడు నియోజక వర్గంలోని వరదయ్యపాలెం మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు చంద్ర బాబు వెన్ను పోటుకు రెండేళ్ల నిరసన కార్యక్రమాలు విజయవంతం చేశారు. అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేశారని ఆరోపిస్తూ హామీల పోస్టర్లు, మేనిఫెస్టో ప్రతులను దహనం చేసి, చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే బ్యానర్లతో ధర్నాలు చేపట్టారు. ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించడం వంటి వినూత్న నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. వైయస్సార్ పార్టీ ఆదేశాల మేరకు చేసే ఆ నిరసన కార్యక్రమాల్లో మండల స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు.

## తుడా చైర్మన్‌కు "ఆర్టికల్ మెమెంటో" ప్రదానం



తిరుపతి కార్పొరేషన్, జూన్ 4 ప్రభాతవార్త
తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా డాలర్స్ దివాకర్ రెడ్డి విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయనను తుడా కార్యాలయంలో జర్నలిస్ట్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలపు అభివృద్ధి కార్యక్రమాలు, విశేష సేవలు మరియు ఆయన పనితీరును వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన "ఆర్టికల్ మెమెంటో"ను తుడచైర్మన్‌కు బహూకరించి తమ అభినందనలు తెలియజేశారు.

## వృత్తిదారులు ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకోండి

చిన్నగొట్టిగల్లు, జూన్ 4 ప్రభాతవార్త:..
:చిన్నగొట్టిగల్లు మండలానికి చెందిన బీసీ, ఎంబీసీ వర్గాలకు చెందిన వృత్తిదారులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తోంది. అర్హులైన నాయి బ్రాహ్మణులు (మంగలి), రజకులు (చాకలి), స్వర్ణకారులు (విశ్వబ్రాహ్మణులు), ఎంబీసీ వర్గాల వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. పథకం ప్రకారం నాయి బ్రాహ్మణులకు నెలకు 200 యూనిట్లు, రజకులకు 150 యూనిట్లు, స్వర్ణకారులు మరి యు ఎంబీసీ వర్గాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల...నిలువు దోపిడీ ఆగేనా ?

**నిబంధనలు గాల్లో.. ఫీజులు ఆకాశంలో !**
**కనీస విద్యార్హత లేని టీచర్లతో బోధన**
**పలు సంస్థల భవనాలకు అనుమతులుండవు**
**అరకొర వసతులు,కొన్ని బడుల్లో కొరవడ్డ భద్రత**
**లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు**
**25 శాతం ఫ్రీ సీట్లకు చరమగీతం**

తిరుపతి విద్య జూన్ 4 ప్రభాత వార్త
తిరుపతి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల భారం రోజురోజుకూ పెరుగుతుండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్మిషన్ల సమయంలో భారీ అడ్మిషన్ ఫీజులతో పాటు వివిధ పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తూ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా యూనిఫాంలు, నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని నిర్దిష్ట దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల ఈ వ్యవహారంపై పర్యవేక్షణ చేయాల్సిన విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫీజుల నియంత్రణ, నిబంధనల అమలులో అధికార యంత్రాంగం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చదివించడం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారిందని, విద్యార్థులను చదివించే పరిస్థితి నుంచి చదువు కొనసాగించడం కష్టసాధ్యంగా మారిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎల్కేజీ, యుకెజీలకే రూ.50 వేల నుంచి లక్ష ఫీజులు :**

ఎల్కేజీ, యుకెజీ చదువులకే 50 వేల నుంచి లక్షల రూపాయల వరకు ఫీజుల రూపేణా పిండుకుంటున్నారు. అడ్మిషన్ల టైం లోనే అడ్మిషన్ ఫీజుతో పాటు పూర్తి ఫీజులో సగానికి పైగా చెల్లించాలని పాఠశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. మధ్య మధ్యలో విద్యార్థులకు టాలెంట్ టెస్టులు, సైన్స్ టెస్టులు, టూర్ల పేర్లతో వేలకు వేలు చెల్లించాలంటూ నోటీసులు పంపిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తున్నారు. పాఠశాలల్లో రోజువారీ తరగతులను నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన చేయాల్సి ఉండగా వాటి పైన దృష్టి సారించకుండా, యాజమాన్యానికి అదనపు ఆదాయాన్ని విద్యార్థుల నుంచి ఎలా సమకూర్చుకోవాలో పకడ్బందీగా ప్లాన్లు వేసి మరీ ఫీజుల కోసం వేధిస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బోర్డుపై ప్రదర్శించని ఫీజుల వివరాలు :**

ప్రతి ప్రైవేట్ స్కూల్లో విధిగా ఏయే తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారనేది డిస్ ప్లే చేయాలని ప్రభుత్వ నిబంధనలో ఉంది. కానీ... తిరుపతి జిల్లా లోని ఏ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను యాజమాన్యం ప్రదర్శించడంలేదు. నిబంధనలను తుంగలో తొక్కుతున్న యాజమాన్యా లను అధికారులు కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

**బోధనా సిబ్బందికి అరకొర వేతనాలు :**

విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలు బోధనా సిబ్బందికి మాత్రం అరకొరగా వేతనాలు చెల్లిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయి. రెండు వేల మందికి పైగా విద్యార్థులు, ఏడు నుంచి 10 స్కూల్ బస్సులున్న స్కూల్లో టీచర్‌గా పనిచేసే ఉపాధ్యాయులకు కూడా రూ. 8 వేలు నుంచి రూ.10 వేలు మాత్రమే చెల్లిస్తుండడం శోచనీయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం స్కూళ్లకు సెలవులు ఇవ్వాల్సి ఉన్నా ఈ నిబంధనను స్కూళ్లు పట్టించుకోవడం లేదు. ఒకవేళ కొన్ని స్కూళ్లు రెండో శనివారాల్లో విద్యార్థులకు సెలవులు ప్రకటించిన టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్లకు సెలవు ఇవ్వకుండా యాజమాన్యాలు అదనపు పని ఒత్తిడితో వేధిస్తున్నాయని టీచర్లు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సెలవు కావాలని కోరినా అనుమతించడం లేదని, డ్యూటీకి ఐదు, పది నిమిషాలు ఆలస్యంగా వెళితే ఆరోజు డ్యూటీ చేసినా సాలరీ కట్ చేస్తున్నారని పలువురు టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నుంచి సకాలంలో ఫీజులు వసూలు చేసి ఇవ్వాల్సిన భారాన్ని తమపైనే మోపుతున్నారని టీచర్లు వాపోతున్నారు. సకాలంలో ఫీజులు చెల్లించని విద్యార్థులను ఇబ్బందులు పెట్టాలని, విద్యార్థుల ఫీజులు వసూలయ్యేదాకా క్లాస్




రూంలో ఇతర విద్యార్థుల ఎదుట దురుసుగా మాట్లాడి క్లాస్ బయట నిలబెట్టి పనిష్మెంట్ ఇవ్వాలని చెప్పుతున్నట్లు కొందరు టీచర్లు తెలిపారు. మార్కుల కోసం, ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా హింసిస్తున్నారని విద్యార్థి సంఘాలు కూడా ఆరోపిస్తున్నాయి.

**అప్పర్ ప్రైమరీ పేరుతో హైస్కూల్ దందా :**

అప్పర్ ప్రైమరీ స్కూల్ నిర్వహణకు మాత్రమే అనుమతులు తీసుకున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను పక్కనపెట్టి యథేచ్ఛగా హైస్కూల్ తరగతులు నిర్వహిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అనుమతులు లేకుండానే 8వ, 9వ, 10వ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మౌనంగా ఉండటంపై విమర్శలకు తావిస్తుంది.

**అనుమతులు లేవు :**

తిరుపతి జిల్లాలోని కొన్ని పాఠశాలలు తప్పుడు డాక్యుమెంట్స్ తో అనుమతులు తీసుకొని నడుపుతున్నాయనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. అనుమతులు లేకున్నా అన్ని అనుమతులు ఉన్నాయని ప్రచారం చేసుకుంటూ దర్జాగా నడిపిస్తున్న స్కూల్స్ కూడా ఉన్నట్లు పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చాలా స్కూళ్లకి నిబంధనల ప్రకారం ప్లే గ్రౌండ్ కూడా లేని స్కూల్స్ చాల ఉన్నాయి .దానితో పాటు చాలా పాఠశాలలో ఫైర్ సేఫ్టీ లు లేవు ఏదైనా అనుకోని సందర్భాల్లో పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగితే విద్యార్థులు సేఫ్ గా తప్పించుకునే అవకాశాలు లేకుండా ఏర్పాటైన స్కూల్స్ ఉన్నా అధికారులు అనుమతులు ఎలా ఇస్తారని ప్రజలు

# తిరుపతి డివిజన్

## తుడా చైర్మన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సుగుణమ్మ



తిరుపతి కార్పొరేషన్, జూన్ 4 ప్రభాతవార్త
తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డిని రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మన్నూరు సుగుణమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతితో పాటు తుడా పరిధిలోని ప్రాంతాలను మరింత ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే అంశాలపై ఈ సందర్భంగా వారు ప్రధానంగా చర్చించారు. నగరంలో పచ్చదనం పెంపొందించడం, పార్కులు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## శ్రీ రామునిపై భక్తితో శ్రీ రామాలయం నిర్మాణం

పులిచెర్ల, జూన్ 4, ప్రభాతవార్త



అందరిదీ ఒకే మాట. ఒకే బాట. ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దాలి.. చేయి చేయి కలిపారు. సంకల్పం నెరవేరింది. పుట్టింటి పై ప్రేమతో గ్రామంపై మమకారంతో శ్రీరాముని పై భక్తితో శ్రీ రామాలయం నిర్మాణానికి ఎందరో దాతలు చేయూతనిచ్చారు. ఆలయాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దారు. ఆ ఆలయమే అయ్యావాండ్లపల్లి కోదండ రామస్వామి ఆలయం పులిచెర్ల మండలం అయ్యావాండ్లపల్లి శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఈ నెల 5వ తేదీ శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సిద్ధమయ్యారు... ఆలయంలో శుక్రవారం ఉదయం గణపతి పూజతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. సాయంకాలం సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని పచ్చటి తోరణాలు. విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేస్తున్నారు.

## సూపర్ సిక్స్ హామీలపై వైసీపీ నిరసన



నాగలాపురం, జూన్ 4 ప్రభాతవార్త:
నాగలాపురం బజార్ వీధిలోని టవర్‌క్లాక్ కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం సమీపంలో సత్యవేడు సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. గత ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ హామీలకు సంబంధించిన బాండ్ పత్రాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని, ప్రజలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అపరంజి రాజు, బీరేంద్రరాజు, మాజీ సర్పంచ్ చిన్నదొరై, జె.బి.మునిరత్నం, ఉదయారెడ్డి, మురళీరెడ్డి, సీనియర్‌నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## తుడా చైర్మన్‌ను కలిసిన తిరుమల కర్ణాటక గెస్ట్ హౌస్ ఉద్యోగులు

తిరుపతి కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త:



తిరుమలలోని కర్ణాటక గెస్ట్‌హౌస్, కర్ణాటక కళ్యాణ మండపాల సముదాయాలకు చెందిన ఉద్యోగస్తులు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ నాయకులు కిరణ్ రాయల్‌తో కలిసి వెళ్లి చైర్మన్‌ను కలిసారు. తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్, కళ్యాణ మండ పాలకు సంబంధించిన ఉద్యోగస్తుల నివాస సముదాయాలకు, ఉద్యోగ సంఘానికి గౌరవాధ్యక్షులుగా వ్యవ హరించాలని దివాకర్ రెడ్డిని కోరారు. తమకు అండగా ఉంటూ, ఉద్యోగుల సంక్షేమానికి తమ సముదా యం అభివృద్ధికి తగిన సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు తుడా చైర్మన్ కి విజ్ఞప్తి చేశారు.

## స్నాతకోత్సవానికి అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్ ప్రారంభం

తిరుపతి విద్య, జూన్ 4 ప్రభాతవార్త
ఎస్వీయూ ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న 63వ నుంచి 68వ సాంవత్సరిక స్నాతకోత్సవాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఆధారంగా అడ్మిట్ కార్డులను పొందవచ్చని పరీక్షల డీన్ ఆచార్య సురేంద్రబాబు, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజమాణిక్యం తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ కాకపోయిన వారు నేరుగా ఎస్వీయూ పరీక్షల విభాగాన్ని సంప్రదించి పొందవచ్చన్నారు. హాల్‌టికెట్ నంబర్‌ను లాగిన్ ఐడీగా ఉపయోగించి సెల్ఫ్ సర్వీస్ పోర్టల్‌లో ప్రవేశించి అడ్మిట్ కార్డును పొందవచ్చని వివరించారు. స్నాతకోత్సవానికి హాజరయ్యే విద్యార్థులు ముందస్తుగా అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## విధ్వంస పాలనకు చరమగీతం పాడి రెండేళ్లు

రైల్వే కోడూరు రూరల్, జూన్ 4 ప్రభాతవార్త:



రాష్ట్రంలో విధ్వంసక పాలన ముగిసి విజయవంతంగా రెండు సంవత్సరములు పూర్తయిందని రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది సుఖసంతోషాలతో జీవన ప్రమాణాలు చేపట్టారని రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు కళాశ్రీ పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. గురువారం పంతగాని కార్యాలయం నందు పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు రెండు సంవత్సరాలు పూర్తిగా విశ్రాంతి తీసుకోని ప్రస్తుతం జెండాలతోను, ఊరేగింపుల తోనూ రోడ్లపైకి రావడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. గతంలో విధ్వంసక పాలన చేసి రాష్ట్రంలో రాక్షస పాలనను చేపట్టి అదే కోవలో రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడారని ఆయన అన్నారు. కేవలం పదకొండు సీట్లతో వైసిపి ప్రభుత్వం నిలబడిపోయిందని, దీనికి రాష్ట్ర ప్రజలు చంపపెట్టుగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ఏ ప్రాంతంలోకి వెళ్లిన అభివృద్ధితో సమాధానం చెబుతున్నారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో వైసీపీ వారు హుందాగా ఉచిత బస్సులలోనూ, మూడు సిలిండర్లతోనూ, తల్లి దీవెన తదితర ఉచిత పథకాలు ఎంతోమంది వైసిపి వారికి ఉపయోగపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో హుందాగా పరిపాలన చేసి రాష్ట్రంలో కోట్లాది రూపాయల పెట్టుబడులు విరివిగా తెస్తున్నారని అన్నారు. ఇరవై మూడు లక్షల కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టి నిరుద్యోగులకు దాదాపు లక్షలాదిమందికి ఉద్యోగాలు ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం ఎంతో సహాయ సహకారాలను నిరుద్యోగులకు అందజేస్తుందని అన్నారు. వైసీపీది గొడ్డలి పార్టీగా రాష్ట్ర ప్రజలు గుర్తించారని ప్రస్తుతం వైసీపీ ఊహలకు రాష్ట్ర ప్రజలు లొంగే పరిస్థితిలో లేవని, 2029 లో కూడా కూటమి ప్రభుత్వం వస్తుందని పంతగాని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, హేమంత్, అంకిపల్లి భువనేశ్వర్, కస్తూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## మున్సిపల్ కమిషనర్ బదిలీ





కె.వి. కృష్ణారెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో కడప కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కె.వి. కృష్ణారెడ్డిని నియమించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన భవానీ ప్రసాద్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు పాలకులకు ఇబ్బందిగా మారింది. అంతేకాక ఆయన తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదంగాను, స్వల్ప వ్యవధిలో కోర్టు కేసులు చోటు చేసుకున్నాయి. విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన చూపిన జాప్యం పాలకులకు ఇబ్బందిగా మారింది. గతం కొంత కాలంగా బదిలీ వస్తున్నదన్న ఊహాగానాలు గురువారంతో తెరపడింది.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



తొట్టంబేడు, జూన్ 4 ప్రభాతవార్త: బాధల్లో ఉన్న బాధితులను ఆదుకోవటానికి సిఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుటుందని పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు అన్నారు. గురువారం మండలంలోని కొణతనేరి పంచాయతీలోని గుర్రప్ప నాయుడు కండ్రిగలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి బాధితులకు సంబంధించిన నివేదికలను ముఖ్యమంత్రికి అందించి ఇతోధిక సహాయాన్ని సాధిస్తున్నారన్నారు. సింగమాల గురవయ్యకు చెక్కును అందించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు గాలిమురళి నాయుడు యూనిట్ ఇన్‌చార్జిలు కాసరంభాస్కర్‌నాయుడు, ఎజిపి కమల్‌కుమార్, లెకనకల మురళినాయుడు, బూత్ ఇన్‌చార్జిలు రామమూర్తి నాయుడు, మునిరాజు పార్టీ కార్యాలయ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



శ్రీకాళహస్తి రూరల్, జూన్ 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలంలో పలువురు బాధితులకు గురువారం బొజ్జల బృందమ్మ సారధ్యంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి పలువురికి ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో నేడు చెక్కులను అందిస్తున్నట్లు బృందమ్మ వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఏడుగురికి చెక్కులను అందిం చారు. ఈ కార్యక్రమాల్లో బృందమ్మతో పాటు శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు మండల అధ్యక్షుడు డాక్టర్ అక్షింతల కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్‌ను విజయవంతం చేయండి

తిరుపతి కార్పొరేషన్, జూన్ 4 ప్రభాతవార్త: నగరంలో పరిశుభ్రతే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని అక్కారంపల్లి మార్గంలోని ఓపెన్ డ్రైనేజి కాలువల్లో పేరుకు పోయిన చెత్త, మట్టిని జెసిబిల సాయంతో తొలగించారు. శుభ్రం చేశారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది విస్తృత స్థాయిలో శుభ్రత పనులు చేపట్టారు. అక్కారంపల్లి రోడ్డు వెంబడి ఉన్న కచ్చా కాలువలో పేరుకు పోయిన చెత్త, మట్టిని తొలగించామని తెలిపారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో రోడ్ల పైన చెత్త తొలగింపు, డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడిక మరియు వ్యర్థాలను తొలగించే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రపరచి మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. కాలువల్లో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ సుమతి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

### తూర్పు గోదావరిలో విజయవంతంగా ముగిసిన...

## 3ఎఫ్ ఆయిల్ పామ్ క్షేత్ర సందర్శన



నారాయణవనం, జూన్ 4 ప్రభాతవార్త : తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల 3ఎఫ్ ఆయిల్ పామ్ క్షేత్ర సందర్శన, విజ్ఞాన యాత్ర కార్యక్రమం విజయ వంతంగా ముగిసిందని ఆ సంస్థ జనరల్ మేనేజర్ విజయప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిలాల్లోని నారాయణవనం, నాగలా పురం, నింద్ర, కార్వేటినగరం, గంగాధర నెల్లూరు, పుత్తూరు, పిచ్చాటూరు, రామచంద్రాపురం, ఏర్పేడు, తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలాలలకు చెందిన ఆయిల్ పామ్ సాగు చేయడానికి సిద్దంగా వున్న సుమారు 50మంది అభ్యుదయ రైతులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ యొక్క ఆయిల్ పామ్ క్షేత్ర సందర్శన కార్యక్రమం జిల్లా ఉద్యానశాఖ సహాయ సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులకు 10 సంవత్సరములు పైగా సమగ్ర యజమాన్య పద్దతిలో పెంచుతూ ఆయిల్ పామ్ తోటల సందర్శన చేయించి ఆయిల్ పామ్ రైతులతో ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేసి వానికి ఆయిల్ పామ్ సాగులో మెళకవలు, ప్రభుత్వ సబ్సిడీలు, సంస్థ అందించు ప్రోత్సహాకాలు మరియు ఆయిల్ పామ్ సాగు వలన కలిగే లాభాలపై సంపూర్ణ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తదుపరి వారిని దూబచర్ల నర్సరీ సందర్శన చేయించి, అక్కడ రెండించెల విధానములతో నాణ్యమైన, విదేశీ, హైబ్రిడ్ విత్తనలములు పెంచు విధానంపై 3ఎఫ్ ఆయిల్ పామ్ సంస్థ మేనేజర్ విజయప్రసాద్ క్షుణంగా వివరించారు. అనంతరం దూబచర్లలోని 3ఎఫ్ అక్షయ కేంద్రం ద్వారా నాణ్యమైన ఎరువులు, పురుగుల మందు, గెలల కోత మరియు డ్రిప్ మరియు పరికరముల సరసమైన ధరలకు అందించు విధానముపై అవగాహన చేశారు. చివరగా రైతులను అయ్యవరంలో ఇటీవల నిర్మించిన పూర్తి ఎనర్జీ యూనిట్ ఆయిల్ పామ్ కర్మాగారంను సందర్శించారు. అక్కడ ఆధునిక ప్రాసెసింగ్ విధానముతో గెలల నుండి రిఫైప్ట్ ఆయిల్ తయారీ విధానము చూపించి సాంకేతిక సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 150 ఎకరాల ఆయిల్ పామ్ కౌలు చేస్తున్న విష్ణు 3నుంచి30 సంవత్సరాల ఆయిల్ పామ్ తోటలు కలిగిన బేతిన సత్యనారాయణ తమ అనుభవాలను వివరించారు. ప్రస్తుతం గెలల ధర 24000టన్నుల ఈ పంట అధిక ఆదాయము ఇచ్చుటయే గాక స్థిరమైన నికర ఆధాయము ఇస్తుందని రైతులు తమ అనుభవాలను తెలిపారు. రైతులు కూడా సంతృప్తిగా సందర్శనకు తరలి వచ్చి అవగాహన కల్పించుకోవడం జరిగిందన్నారు

## మామిడి తోటలపై ఏనుగుల దాడి

రామకుప్పం, జూన్ 4 ప్రభాతవార్త

జంట ఏనుగులు ప్రతిరోజు ననియాల పరిసర ప్రాంతాల్లో పంట పొలాల వైపు వచ్చి కడుపునిండా ఆరగించి అటవీ ప్రాంతంలోకి వెళ్ళేవి. బుధవారం రాత్రి జంట ఏనుగులు రూటు మార్చి గొరివి మాకులపల్లి పంచాయతీ చిన్నగెరిగిపల్లి ప్రాంతంలో మామిడి తోటపై పడి కొమ్మలు విరిచి కాయలను నేల రాల్చాయి. చిన్న గెరిగిపల్లి నుంచి వి.కోట నాయకనేరి అటవీ ప్రాంతంలోకి వెళ్లాయని అటవీ అధికారుల సమాచారం. రాత్రి సమయంలో మళ్లీ రామకుప్పం మండల వైపు రావచ్చుని రైతులు తమ పంట పొలాల వైపు ఒంటరిగా వెళ్లవద్దని సూచించారు. నష్టపోయిన మామిడి రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎస్పీ బాలు జయంతికి రామిరెడ్డి ధ్వజారెడ్డి విరాళం



రైల్వేకోడూరు రూరల్, జూన్ 4 ప్రభాత వార్త: ఈనెల 7న భాను ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలను నిర్వహించేందుకు తన వంతు సహాయ ంగా 15,000 రూపాయల నగదును రామిరెడ్డి ధ్వజారెడ్డి సంబంధిత వారికి గురువారం స్థానిక ఎంపీపీ కార్యాలయ ంలో అందజేశారు. రైల్వేకోడూరులో ఎస్పీ బాలసుబ్రమణ్యం 72వ జయంతిని పురస్కరించు కొని భాను ఈవెంట్స్ ఆధ్వర్యంలో గ్రాండ్గా ఆర్కెస్ట్రాను ఏర్పాటు చేసి జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు. అందుకు రైల్వేకోడూరు ఉప మండల అధ్యక్షులు వైసీపీ సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి నగదును అందజేశారు.

**అనారోగ్యంగా ఉన్న యువతికి ధ్వజారెడ్డి విరాళం:**

రైల్వేకోడూరు పట్టణంలోని ధర్మపురానికి చెందిన శిరీష అనే అనారోగ్య బాధ్యతురాలకి వైద్య ఖర్చులకు నగదును అందజేశారు. అదేవిధంగా సొంత నిధులను వెచ్చించి అనారోగ్యంతోను, విద్యకుగాను పెన్షన్ రాని వారికి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఉదారంగా ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆర్ వి రమణ, ఆనాల చంగల్ రెడ్డి, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు ఎస్ కే షఫీ, జనార్దన్ రాజు, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, బత్తిన ఆనంద్, కృష్ణారెడ్డి, గోపి, ప్రసాద్ రెడ్డి, రామిరెడ్డి ఓబుల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బత్తలమని తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారుల ఇంటి వద్దకే...సిఎం సహాయనిధి చెక్కులు



శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త: నేడు రాష్ట్రంలో జవాబుదారి ప్రభుత్వం నడుస్తుంది. మాటలు చెప్పి కాలం గడిపే నాయకత్వం లేదని మాట తప్పని సిఎం చంద్రబాబు నాయుడు నిరుపేదల కష్టాలను, నష్టాలలో ఆదుకోవటానికి సిఎం సహాయ నిధి నుంచి సహాయం అందిస్తున్నారని బొజ్జల బృందమ్మ అన్నారు. గురువారం పలు వార్డుల్లో(1,5,20,17) పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు అధ్యక్షతన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలోని బాధితుల అభ్యర్థనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సహాయం అందిస్తున్నారని బృందమ్మ వివరించారు. ఆర్థిక సహాయం అందించటమే కాకుండా లబ్దిదారుల ఇళ్ళ వద్దకు వెళ్లి సహాయం అందించాలనే ఆదేశంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆచరిస్తున్నట్లు బృందమ్మ వివరించారు. ఓ వైపు సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధికి పరుగులు తీస్తున్నారన్నారు. గత ఐదేళ్ళలో పరిపాలించిన పార్టీ విధ్వంసం సృష్టిస్తే రెండేళ్ళలో ఎన్నో అభివృద్ధి పథకాలతో పరిపాలన ముందుకు సాగిస్తున్నారన్నారు. గురువారం పట్టణం లోని బాధితులకు రూ.3.3లక్షల చెక్కులను అందించారు. ఏడాది కాలంలో 332 మంది బాదితులకు సిఎం సహాయ నిధి నుంచి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, రూ.3,49,30,126లు అందించారన్నారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జిలు గోపినాథ్, కాసరం రమేష్, కంతా రమేష్, బి.రేణుకమ్మ, వాకచర్ల గుర్రప్పశెట్టి, బబాలు డిల్లిబాబు,, సుబ్రమణ్యం, రాకేష్, కోబాక లక్ష్మణ్, రామకృష్ణ, బి.వెంకయ్య, సుమతి, మీర్జా, బాబురెడ్డి, సాజిద్, భాస్కర్‌గౌడ్, అనంద్, గోపి, మిల్ల బాబు, అనితమ్మ, అనూష, చంద్ర, మనోజ్, బాబు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చైర్మెన్ జన్మదిన సంబరాలు



శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త: ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయం చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి జన్మదిన సందర్బంగా గురువారం సంబరాలు ఏర్పాటు చేసారు. గ్రంథాలయ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులతో కలసి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు పాఠపుస్తకాలు, నోటు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు లావణ్య, హరికృష్ణ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, మునిసుబ్బారెడ్డి, షణ్ముగం, యుగంధర్ మంజునాథ్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## సంకట హర చతుర్ధి హోమాలు



శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం లో గురువారం సంకట హర చతుర్థి హోమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలోని అంజంజి వినాయకుని ఆలయం వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించిన హోమాల్లో ఆలయ ఎగ్జికూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎస్‌ఎంకె శ్రీనివాసు గురుకుల్ సారధ్యంలో పూజలు హోమాలు నిర్వహిం చారు. గురువారం కావటంతో ఓ వైపు చతుర్థి హోమాలు, పూజలు మరో వైపు ఆలయంలో గురుదక్షిణా మూర్తికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. గతంలో సంకట హర చతుర్థి హోమాలను దేవస్థానం నిర్వహించేది. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా శ్రీనివాసులు గురుకుల్ కలశ స్థాపన గావించారు. తరువాత హోమాలు నిర్వహించారు. పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగిసాయి.

## గుక్కెటి నీటి కోసం గుటకలు...పనిచేయని బోరు



ఏర్పేడు, జూన్ 4 ప్రభాతవార్త: మండలం లోని రాజులపాళెం కొత్త దళితవాడ ప్రజలు గుక్కెడు నీటి కోసం తిప్పలు పడుతున్నారు. వేసవి కాలం ఏ గ్రామం లోనూ మంచినీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పలుమార్లు అధికారుల సమీక్షా సమావేశాల్లో సూచించారు. అయితే అధికారుల తీరుతో రాజుల కండ్రిగ గ్రామంలోని కొత్త దళత వాడలో ప్రజలు మంచినీటి కోసం తిప్పలు పడుతున్నారు. బోరు నెల రోజులుగా పని చేయటం లేదని దళితవాడ వాసులు చెబుతున్నారు. ఈ బోరు పని చేయకపోవటంతో గ్రామస్తులు సహకారంతో పైపులను పైకి తీసి బాగు చేసుకున్నారు. అయితే మళ్ళీ సమస్యతో, ఎన్ని సార్లు అధికారులకు మొరబెట్టుకున్నా పట్టించుకోక పోవటంతో తిప్పలు పడుతున్నారు. నీటి కోసం కొందరు వ్యవసాయ బోర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరును బాగు చేయాలని కోరుతున్నారు.

## ఏర్పేడులో పేదలకు అన్నదానం



ఏర్పేడు, జూన్ 4 ప్రభాతవార్త: ఏర్పేడు మండల కేంద్రంలో గురువారం తెలుగు దేశం మాజీ అధ్యక్షుడు పొన్నారావు సారధ్యంలో పేదలకు అన్నదాన కార్యక్ర మాలను నిర్వహించారు. మండలానికి చెందిన ఉమ్మడి చిత్తూరుజిల్లా గ్రంథాల య సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి జన్మదిన సందర్బంగా మండల తెలుగు దేశం పార్టీ సంబరాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలో కేక్ ఏర్పాటు చేసి కట్ చేసారు. ఈ కార్యక్రమాల్లో పొన్నా రావుతో పాటు పార్లమెంట్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణవేణి మండల పార్టీ ప్రదాన కార్యదర్శి మునెయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి కట్టప్ప మొదలి పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, యూనిట్ ఇన్‌చార్జిలు నిరంజన్‌బాబునాయుడు, రాచేటి సుబ్రమణ్యం, సీతాపతి ఆచారి, పార్టీ నాయకులు సుదాకర్‌రెడ్డి, కేకేరమణ, గుణయాదవ్, గణేష్‌నాయుడు, దొరస్వామిరెడ్డి, చంద్రాంరెడ్డి, శివారెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, జగదీష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పరశురామేశ్వరుని సేవలో జాయింట్ కలెక్టర్



ఏర్పేడు, జూన్ 4 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలోని అనందవల్లి సమేత పరశు రామేశ్వరుని ఆలయంలో గురువారం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ రేనంటి గోవిందరాజులు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఇఓ మునిశేఖర్, వేదపండితులతో ఆలయ ముఖ ద్వారం వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్బంగా వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులుచే ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్బంగా గిరినాయుడు మాట్లాడుతూ వేసవి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి పెరుగుతుందన్నారు. రెండు రోజులుగా తిరుపతి నుంచి ఆర్‌టిసి నడుపుతున్న ప్రత్యేక ప్యాకేజి లో రెండు ట్రిప్పుల్లో భకక్తులు విశేష సంఖ్యలో వస్తున్నారన్నారు. ఈ ఏర్పాటు ఎంతో ప్రయోజనకరగంగా ఉందన్నారు. గురువారం మూడు ట్రిప్పుల్లో 200 మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు బత్తల గిరినాయుడు వివరించారు.

## శివయ్య సేవలో ఎన్నికల కమిషనర్



శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని సేవలో గురువారం కేంద్ర ఎన్నికల కమిషనర్ ప్రభుత్వ సహాయకార్యదర్శి సంజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్దప్రోటోకాల్ ఎఇఓ మోహన్ ఎపిఆర్‌ఓ రవి, ధర్మకర్తల మండలి సభ్యులు పగడాల మురళి సారధ్యంలో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు స్వామి అమ్మవార్ల చిత్రపటాలు, తీర్థ ప్రసాదాలను ధర్మకర్తల మండలి సభ్యుడు పగడాల మురళి, ఎఇఓ విద్యాసాగర్ రెడ్డి, శ్రీకాళహస్తి తహశీల్దార్ టివి సుబ్రమణ్యం, లైసన్ ఆఫీసర్ రంజిత్, శ్రీనివాసులు, దుర్గా ప్రసాద్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఏర్పాట్లును టెంపుల్‌ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, సుదర్శనం నాయుడులు, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

## గిరిజనుల సమస్యలపై స్పందించండి

### -జిల్లా కలెక్టర్‌కు గిరిజన సలహాసంఘ సభ్యుడు



తొట్టంబేడు, జూన్ 4 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివశిస్తున్న గిరిజనుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య జిల్లా కలెక్టర్‌ను కలసి అభ్యర్థించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను కలసి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలతో పాటు శాలువతో సత్కరించారు. ఈ సందర్బంగా సుబ్బయ్య కలెక్టర్ దృష్టికి నేడు జిల్లాలోని గిరిజనులు తమ హక్కులను ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం గిరిజనులకు సంబంధించి వెసులుబాట్లు కల్పిస్తున్నా వాటిని ఉపయోగించుకో లేకపోతున్నారని వివరించారు. ముఖ్యంగా నేటికి గిరిజనుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉందన్నారు. ప్రభుత్వం విద్యాపరంగా ఎన్నో వెసులు బాట్లు కల్పించిందని అయితే గిరిజనులు ఉన్నత విద్యను అందుకోలేక పోతున్నారు. ఇక నేటికి గిరిజనులు గూడు సదుపాయం లేక పూరి గుడిసెల్లో వలస జీవితాలనే అనుభవిస్తున్నారని గిరిజన తాండాల్లో వారిని చైతన్య పరచుటకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని సుబ్బయ్య కలెక్టర్‌ను అభ్యర్థించారు.

## స్పదించిన విద్యాశాఖ : విద్యార్ధి సంఘాలు

శ్రీకాళహస్తి, జూన్ 4 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని కొత్తపేటలో ఓ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. అయితే విద్యాశాఖ అధికారులు గురువారం ఆ పాఠశాల తరగతి గదుల నుండి విద్యార్థులను బయటకు పంపివేసినట్లు తెలిపారు. విద్యాసంస్థలు నిబంధనలను అతిక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కానీ ఆ పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, సంఘాలు విన్నవించితే కాని విద్యాశాఖ పట్టించుకోవడం లేదని తెలిపారు. శ్రీకాళహస్తిలోని మిగిలిన పాఠశాలలు నిబంధనలను పాటిస్తున్నా, ఆ పాఠశాల యజమాన్యం మాత్రం తన ఇష్టం అన్నట్లు వ్యవహరిస్తుందని, విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. మరి విద్యాశాఖ ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ నిబంధనలను అమలు చేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ విధుల్లో...నిరక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు : కలెక్టర్




తిరుపతి కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. గురువారం స్థానిక సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులుతో కలిసి ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకబడిన బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం ప్రతి బిఎల్‌ఓ బాధ్యత అని స్పష్టం చేశారు. జిల్లాలోని కొన్ని బూత్‌లలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వెనుకబడిన బి ఎల్ ఓలు వెంటనే పనితీరును మెరుగుపరచుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లు, డూప్లికేట్ నమోదులు లేదా అర్హత లేని పేర్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మ్యాపింగ్, ఇంటింటి సర్వే, డేటా అప్‌డేషన్ తదితర అంశాల్లో వెనుకబడిన సిబ్బంది వెంటనే పనితీరు మెరుగుపరుచుకోవాలని, లేకపోతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని తప్పనిసరిగా పూర్తి చేయాలని, నిర్దేశిత గడువులోపు ఓటర్ల జాబితా పక్రియ పనులు పూర్తి కాకపోతే సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. సమీక్షా సమావేశాలకు గైర్హాజరయ్యే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ విధుల్లో నిరక్ష్యం వహించే వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, దాని ఖచ్చితత్వం కోసం బి ఎల్ ఓలు అంకితభావంతో పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. మ్యాపింగ్‌లో వెనుకబడిన బూత్‌లపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ప్రతిరోజూ పురోగతిని సమీక్షి స్తామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా అప్పగించిన విధులను ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. నిరక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినదని పేర్కొన్నారు. ప్రతి బిఎల్ ఓ తమ పరిధిలో ఇంటింటి సర్వేను వేగవంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు మాట్లాడుతూ, ప్రతి బి ఎల్ ఓ తమకు కేటాయించిన గ్రామ, వార్డు, బూత్ పరిధిలోని ఓటర్ల జాబితా సవరణ పనులను ప్రాధాన్యతగా తీసుకుని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, ఎన్నికల విభాగ అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత బి ఎల్ ఓ లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.